వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శనివారం 12 అక్టోబర్ 2024







# జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు

**- రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి**

**రాయచోటి, అక్టోబరు 11, ప్రభాతవార్త:**
జిల్లా ప్రజలకు రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. నవరాత్రులలో భాగంగా శక్తి స్వరూపిణి అయిన అమ్మవారి 9 రోజుల పాటు భక్తిశ్రద్ధలతో పూజిస్తారని పదో రోజు దశమితో విజయానికి సంకేతంగా దసరా పండగను ఆనందోత్సాహాలతో జరుపుకుంటారని తెలిపారు. ఈ దసరా పండగ జిల్లా ప్రజలందరికీ ధనం, ధాన్యం, విజయం, ఆరోగ్యం, విద్య, సౌభాగ్యం, ఆయురారోగ్యాలను కలుగజేయాలని అన్నమయ్య జిల్లా సమగ్ర అభివృద్ధి సాధించాలని మంత్రి తెలిపారు.



# ఉత్తమ భవిష్యత్తుకు పునాది వేద్దాం

**రాయచోటి, అక్టోబరు 11, ప్రభాతవార్త:**
ఆడపిల్లల్ని చదివిద్దాం, భావితరాలకు ఉత్తమ భవిష్యత్తుకు పునాదులు వేద్దామని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం రాయచోటి కలెక్టరేట్ పీజీఆర్ఎస్ హాల్లో అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని ఐసీడీఎస్, వైద్య, ఆరోగ్యశాఖ మరియు విద్యాశాఖల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా సాధికారతను సాధించాలంటే అమ్మాయిలందరికీ చదువునే అవకాశం కల్పించాలని, సమాజంలో అమ్మాయిలు చదువుకుంటే భవిష్యత్తులో సమాజాలను పురోగతివైపు నడిపించడంలో వారే కీలక పాత్ర పోసిస్తారని వారి చదువు పట్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, తద్వారా ప్రోత్సహించిన, చేసిన వారికి పడే చట్టాలను వివరించారు. అనంతరం అంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా బాల్య వివాహాలు నిలుపుదల చేయుటలో కృషి చేసిన అధికారులకు, సిబ్బందికి మెమెంటోలను కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి కొండయ్య, జిల్లా బాలల పరిరక్షణ విభాగ సిబ్బంది, సీడీపీవోలు, సూపర్‌వైజర్లు, మహిళా సంరక్షణ కార్యదర్శులు, ఐసీడీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





బద్వేలు పట్టణంలో ప్రత్యేక అలంకారంలో అమ్మవారు



















# పారిశుద్ధ్య కార్మికులకు ఉప సర్పంచ్ వస్త్ర వితరణ

**చిట్వేలి, అక్టోబరు 11, ప్రభాతవార్త:**
చిట్వేలి గ్రామ పారిశుద్ధ్యం కోసం శ్రమించే ప్రతి సిబ్బంది కుటుంబంలో దసరా ఆనందాలు నిండుగా చేకూరాలని గ్రామ ఉపసర్పంచ్ ఉమామహేశ్వర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పారిశుద్ధ్య కార్మికులకు సిబ్బందికి తన సొంత నిధులతో నూతన వస్త్రాలను వితరణగా ఇచ్చారు. ఉప సర్పంచ్ ఔదార్యంతో ప్రతి ఏడాది విధిగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల కార్మికులు హర్షం వ్యక్తం చేశారు. ఉమామహేశ్వర్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది నరసింహ, వెంకటేష్, శివ కుమార్, నాగేశ్వరరావు, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.



# ఉగ్రరూపిణిగా శ్రీభద్రకాళీ అమ్మవారు

**చిట్వేలి, అక్టోబరు 11, ప్రభాతవార్త:**
దుర్గాష్టమి మహర్నవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం పాత చిట్వేలిలోని శ్రీభద్రకాళి అమ్మవారు మహిషాసుర మర్దిని అలంకారంలో భక్తులకు కటాక్షించారు. ప్రత్యేక పూజలు చేపట్టారు.






## దుర్గాదేవి అలంకరణలో తిరుపతి గంగమ్మతల్లి



**పీలేరు, అక్టోబరు 11 ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని కలికిరి మండలం ఫత్తేగడ పంచాయతీ తెల్లగుట్టపల్లెలోని తిరుపతి గంగమ్మ ఆలయంలో అమ్మవారు దుర్గాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. శుక్రవారం ఉదయం ఆలయంలో నిర్వాహకులు అమ్మవారిని విశేషాలంకరణ చేసి అర్చకులు అబిషేకాలు ఘనంగా నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కపకు పాత్రులైయ్యారు. ఈకార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు అగస్తీశ్వర్, మంగమ్మ, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్‌లో మద్యం షాపులకు పెరిగిన ధరఖాస్తులు

**పీలేరు, అక్టోబరు 11 ప్రభాతవార్త:** పీలేరు డివిజన్‌లో మూడు మండలాలకు 9 బ్రాందీషాపులకు దరఖాస్తులు అందినట్లు పీలేరు ఎక్సైజ్ సీఐ వి. సుబ్బారెడ్డి తెలిపారు. డివిజన్‌లో పీలేరు మండలం 6 బ్రాందీషాపులకు గాను 43 దరఖాస్తులు అందాయి, కలకడ మండలంలో 2 బ్రాందీషాపులకు గాను 44 దరఖాస్తులు అందాయి, అలాగే కేవి.పల్లె మండలం ఒక బ్రాందీషాపుకు గాను 20 దరఖాస్తులు అందినట్లు పీలేరు ఎక్సైజ్ సీఐ వి.సుబ్బారెడ్డి తెలిపారు.

## తలుపులలో అంతర్జాతీయ బాలిక దినోత్సవ సంబరాలు



**పీలేరు, అక్టోబరు 11 ప్రభాతవార్త:** బాలికపై వివక్ష కుటుంబ అభివద్దికి అవరోధమని హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని తలుపుల పీహెచ్‌సీ ప్రధాన వైద్యాధికారి రమేష్‌రెడ్డి ఆదేశాల మేరకు అంతర్జాతీయ బాలికల దినోత్సవం కార్యక్రమాలు నిర్వహించారు. బాలికల హక్కుల్లో భాగంగా విద్య పోషణ, ఆరోగ్యం పట్ల లింగ వివక్షత లేని శ్రద్ధ కుటుంబంలోని తల్లిదండ్రుల నుంచే మొదలైతే ఆడబిడ్డ అన్ని రంగాల్లో అభివద్దికి కారణమవుతుందని లేనిచో ఆడబిడ్డ మనుగడ అన్ని రంగాల్లో హానికర ప్రభావం చూపుతుందన్నారు. బాలిక అక్షరం ఆసరా చేసుకుని హక్కుల సద్వినియోగం కోసం వివక్షతను రూపుమాపే దిశగా అవగాహన అవసరమని కొండయ్య బాలికలకు వివరించారు. అనంతరం ఆడబిడ్డ రక్షణ- అందరి బాధ్యత సష్టికి మూలం ఆడబిడ్డ ప్రగతికి చిహ్నం ఆడబిడ్డ, మొదలగు నినాదాలు చేస్తూ పురవీధుల్లో బాలికల సహకారంతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం నాగవేణి, ఆశ కార్యకర్తలు బాలికలు పాల్గొన్నారు.

## సభ్యత్వాన్ని తీసుకుంటున్న యర్రగుంటపల్లె రైతు



**పీలేరు, అక్టోబరు 11 ప్రభాతవార్త:** మండలంలో పీలేరుకు చెందిన ప్రకతి వ్యవసాయ నిపుణులు బోదేషావలి స్థాపించిన ఆర్ శ్యాట్ అనే స్వచ్ఛంద సంస్థఆధ్వర్యంలో నెక్ట్స్ జెన్ అనే ఎఫ్‌పిఓను ప్రారంభించడం జరిగింది. పీలేరు మండలంలోని 15 పంచాయతీలలోని రైతులను సంఘటితం చేసి వారు పండిస్తున్న పంటలకు గిట్టుబాటు ధర కల్పించడం విలువ అధారిత ఉత్పత్తులను తయారుచేయడం రైతులను శాస్త్ర సాంకేతిక రంగాలపై అవగాహన కల్పిస్తూ ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయ పద్దతుల్ని అవలంభిస్తూ వారు ఆర్థికంగా ఎదగడానికి రైతులే నలుగురికి ఉపాధి కల్పించే దిశగా ఈఎఫ్‌బీఓను అభివద్ధి చేయాలనే సంకల్పంతో శుక్రవారం నుంచి రైతులకు ఎఫ్‌పీఓ యొక్క విధి విధానాల గురించి వివరిస్తూ సభ్యత్వాన్ని స్వీకరించడం జరుగుతుంది. కావున పీలేరు మండలంలోని 15 పంచాయతీలకు సంబంధించిన రైతులు బోదేషావలిని సంప్రదించి ఎఫ్‌పీఓలో సభ్యత్వాన్ని తీసుకోవాలన్నారు.

## మహిషాషురమర్ధిని అలంకరణలో యల్లమ్మతల్లి

**పీలేరు, అక్టోబరు 11 ప్రభాతవార్త:** స్థానిక కోటపల్లెలో వెలసిన శ్రీపద్మావతీ ఆండాల్ వెంకటేశ్వరస్వామి ఆలయంలో నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం అమ్మవారిని మహిషాషురమర్ధినిగా ప్రత్యేకంగా అలంకరించారు. అలాగే ప్రభుత్వాసుపత్రి ఆవరణలో వెలసిన శ్రీశ్రీశ్రీ రౌద్రాల అంకాళమ్మ ఆలయంలో అమ్మవారిని మహిషాషురమర్ధినిగా అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అలాగే చిత్తూరు మార్గంలోని మోడల్ కాలనీలో యల్లమ్మ తల్లిని మహిషాశురమర్ధినిగా అలంకరణలో ప్రత్యేకంగా అలంకరించారు. అర్చకులు ప్రత్యేక అలంకరణ చేసి అనంతరం ప్రత్యేక పూజలుచేసి అనంతరం భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.

## తపాలాసేవలు సద్వినియోగం చేసుకోవాలి



**పీలేరు, అక్టోబరు 11 ప్రభాతవార్త:** తపాలసేవలను గ్రామీణ ప్రాంత ప్రజలకు అందజేయడంలో గ్రామీణ తపాలా బ్రాంచిపోస్టు మాస్టర్లు కీలకమని తిరుపతి డివిజన్ తపాలాశాఖ సీనియర్ ఎస్పీ నరసప్ప అన్నారు. శుక్రవారం తపాలా వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో భాగంగా స్థానిక పోస్టాఫీసులో తపాలాశాఖలోని అన్ని పథకాలను ప్రజలకు చేరవేయడంలో ప్రతిభ కనపరిచిన బీపీఎం లావణ్య, బీపీఎం మాధవి, ప్యాకర్లు ఫాతిమాబేగం, జాహ్నవిలకు ఎస్పీ ప్రోత్సాహకాలు అందజేశాఉ. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ డివిజనల్ పరిధిలోని 393 గ్రామీణ తపాలా శాఖలు, తిరుపతి, శ్రీకాళహస్తి, చంద్రగిరిలో మూడు హెడ్‌పోస్టాఫీసులు నడుస్తున్నాయన్నారు. వీటికి అనుబంధంగా 29 తపాలా డివిజన్లతో పాటు 60 సబ్ పోస్టాఫీసులు ఉన్నాయన్నారు. అన్ని గ్రామీణ శాఖలలోను ఇప్పటికి 8,59,344 మంది వివిధ రకాల ఖాతాలు కలిగి ఉన్నారన్నారు. పీలేరు డివిజన్ పరిధిలో ఆరు 5స్టార్ గ్రామాలు, 30 సుకన్య గ్రామాలు, 6 బీమా గ్రామాలలో సభ్యులను ఎంపిక చేశారని తెలియజేశారు. తిరుపతి నుంచి వచ్చే తపాలా బ్యాగులను పీలేరు బస్టాండు నుంచి సుండుపల్లె మార్గంలోని చీనేపల్లెకి, రాయచోటి మార్గంలోని కలకడకు, తలుపుల మార్గంలోని బసన్నగారిపల్లె వరకు రోజూ తపాలా బ్యాగులను తమసిబ్బంది ద్వారా చేరవేయడం జరుగుతుందన్నారు. పీలేరు తపాలా ఇన్స్‌పెక్టర్ వినోద్‌కుమార్‌ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈకార్యక్రమంలో తపాలా సిబ్బంది పాల్గొన్నారు.

## మర్రికుంటపల్లెలో వీధిలైట్లు ఏర్పాటు



**కలికిరి, అక్టోబరు 11, ప్రభాతవార్త:** మండలంలోని మర్రికుంటపల్లె పంచాయతీలో శుక్రవారం స్థానిక సర్పంచ్ ఎ.రెడ్డిరామ్ కొత్త వీధిలైట్లు ఏర్పాటు చేశారు. ఇటీవల కురిసిన వర్షాలకు వీధిలైట్లు మరమ్మతులకు గురికావడంతో కొత్త వీధిలైట్లు ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించారు.

## గుండెపోటుతో మృతి



**కలికిరి, అక్టోబరు 11, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని అమర్‌నాథ్‌రెడ్డి కాలనీలో నివాసం ఉంటున్న ఆర్టీసీ డ్రైవర్ అంకన్న (47) శుక్రవారం గుండెపోటుతో మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న కలికిరి మండలం టీడీపీఅధ్యక్షుడు ఎస్.నిజాముద్దీన్, జనసేన అధ్యక్షుడు అస్లాం, టీడీపీ నాయకులు జనసేన కార్యకర్తలు అంకన్న ఇంటికి చేరుకొని అంకన్న మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆర్టీసీ డ్రైవర్ కుటుంబానికి పీలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి అండగా ఉంటారని డ్రైవరు కుటుంబ సభ్యులకువారు భరోసా ఇచ్చారు.

## నేడే కలికిరికి మాజీ సీఎం రాక..

**కలికిరి, అక్టోబరు 11, ప్రభాతవార్త:** ఉమ్మడి రాష్ట్రమాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి శనివారం కలికిరికి విచ్చేస్తున్నట్లు మాజీసీఎం వ్యక్తిగత కార్యదర్శి కృష్ణప్ప తెలిపారు. శనివారం హైదరాబాదులో బయలుదేరి రేణిగుంట విమానాశ్రయం చేరుకొని అక్కడి నుంచి రోడ్డు మార్గాన కలికిరికి చేరుకుంటారన్నారు.

### ముగ్గురాయి వ్యాపారం ఫుల్..

## కాటా, రాయి సరఫరా నిల్



**ఓబులవారిపల్లె, అక్టోబరు 11, ప్రభాతవార్త:** ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన మంగంపేట ఏపీఎండీసీ పరిధిలో ముగ్గురాయి వ్యాపార లావాదేవీలు మూడు పువ్వులు, ఆరు కాయలుగా విరాజిల్లుతున్నా కాటా వే బ్రిడ్జీ, ముగ్గురాయి సరఫరా చేసే వస్తువులు నిల్‌గా ఉన్నట్లు తెలుస్తోంది. దాదాపు 250 లారీలు ఉన్నప్పటికీ రెండు, మూడు టిప్పులు రోజుకు సరఫరా చేయాల్సి ఉందని ఇలాగైతే కనీసం బండికి కంతులు ఎలా కట్టాలని డ్రైవర్లకు వేతనాలు ఎలా ఇవ్వాలనే ప్రశ్నలు రేకెత్తుతున్నాయి. కనీసం గిట్టుబాటు ధరలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు లారీ ఓనర్లు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా లారీలకు సంబంధించి వే బ్రిడ్జీ కాటాలు పెంచి రెండు లైన్లుఅ రోడ్డు మార్గాలు ఏర్పాటు చేసి ముగ్గురాయి సరఫరా చేస్తే కొంత వరకు ట్రిప్పులు పెరిగి కనీసం గిట్టుబాటు ధర ఒక్కో లారీ నాలుగు ట్రిప్పులు తోలుకున్నా గిట్టుబాటు అవుతుందని లారీ ఓనర్లు వ్యాపారస్థులు సంబంధిత ఉన్నతాధికారులను కోరుతున్నారు.

## పేదలకు వినికిడి యంత్రాలు పంపిణీ

**రాజంపేట అర్బన్, అక్టోబర్ 11, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం మినిస్ట్రీ ఫర్ సోషల్ జస్టిస్ ద్వారా వికలాంగులకు, దివ్యాంగులకు బిజెపి జిల్లా అధ్యక్షుడు సాయి లోకేష్ శుక్రవారం వినికిడి యంత్రాలు అందజేశారు. చెవిటి వారికి వినికిడి పరికరాలు అలిమ్కో సంస్థ ద్వారా మంజూరు చేయించి రాజంపేట మండలం పెద్దకారం పల్లి పంచాయతీ అరుంధతీ వాడకు చెందిన గంపాల సుబ్బయ్య, నాగిపోగు సుబ్బమ్మ, సుబ్బరాయుడులకు వినికిడి పరికరాలు అందించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరూ కూడ ఈ యొక్క సంస్థ ద్వారా వారికి కావలసిన పరికరాలను పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షురాలు ప్రబావతమ్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ యాదవ్, మైనారిటీ మోర్చా ఉపాధ్యక్షులు షబ్బీర్ ఆహ్మద్, జిల్లా కార్యదర్శి సమ్మెట నరేంద్రరాజు, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు సునీత నారాయణ వర్మ, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## యువతకు క్రీడలు ఎంతో ముఖ్యం

**ఓబులవారిపల్లె, అక్టోబరు 11, ప్రభాతవార్త:** క్రీడలు యువతకు ఎంతో ముఖ్యమని అలాగే మానసిక ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని అందజేస్తాయని అందువల్ల యువత అన్ని రంగాల్లో రాణించాలని టీడీపీ ఇన్‌ఛార్జి ముక్కా రూపానందరెడ్డి, ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌లు అన్నారు. శుక్రవారం వారు మంగంపేట గ్రామంలో నిర్వహించిన క్రీడా పోటీలను ప్రారంభించి ప్రసంగించారు. రాష్ట్రానికి, దేశానికి యువత ఆదర్శం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో వనంపేట గ్రామ యూత్ మరియు ప్రజలు ఎన్డీఏ కూటమి ఒక్క సారి వికాస్‌రెడ్డి, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిషాసురమర్ధిని ఉగ్రరూపంలో అమ్మవారు

**తంబళ్లపల్లె, అక్టోబరు 11, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని సోమేశ్వరాలయంలో దసరా మహోత్సవాల్లోభాగంగా శుక్రవారం అమ్మవారు ఆలయ ప్రధానఅర్చకుడు మహేష్ ప్రత్యేక పుష్పాలంకరణ, అర్చనలు,అభిషేకాలు నిర్వహించారు. తంబళ్లపల్లె మండల కేంద్రంలోని మహిళా భక్తులు పెద్దఎత్తున హాజరై అమ్మవారికి శాంతిపూజలు నిర్వహించి తతీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని మండలంలోని వందలాది మంది భక్తులు అమ్మవారి ఉగ్రరూపాన్ని దర్శించి తరించారు.

## విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన ఎస్పీ



**కడప క్రైం, అక్టోబరు 11, ప్రభాతవార్త:** విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు ప్రజలకు, పోలీసు సిబ్బందికి, మీడియా మిత్రులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ దసరా పండగ అందరికీ విజయాలు చేకూర్చాలని చేపట్టిన ప్రతీ కార్యం సఫలీ కృతం కావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ప్రజలకు అమ్మవారి అనుగ్రహం ఎల్లవేళలా ఉండాలని, అన్ని వర్గాల వారు సుభిక్షంగా, సుఖ సంతోషాలతో జీవించాలని అభిలషించారు.

## తాగునీటి సమస్య పరిష్కారం

**రాయచోటి, అక్టోబరు 11, ప్రభాతవార్త:** మండలంలోని మట్లి గ్రామ పంచాయతీలో నెలకొన్న నీటి సమస్యను శుక్రవారం ఆ గ్రామ సర్పంచ్ సోమూరపు నాగార్జునచారి తాగునీటటి సమస్య లేకుండా చేశారు. గంగాపురంలో గవర్నమెంటు స్కీం బోరు స్టాటరు రిపేరు కావడంతో తయారు చేయించి మళ్లీ కొత్త పైపులు అమర్చి సమస్యను పరిష్కరించడంతో సర్పంచును గ్రామ ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో రఘురామయ్య, నాగరాజా, రామకృష్ణ, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

### రేపు ప్రొద్దుటూరులో

## నూర్ బాషా జాతీయ మేధావుల సమావేశం



**ప్రొద్దుటూరు అర్బన్, అక్టోబర్ 11, ప్రభాతవార్త:** ఆదివారం ప్రొద్దుటూరులో నూర్ బాషా దూదేకుల కులస్థుల జాతీయ మేధావుల ఐక్య వేదిక నిర్వహిస్తున్నామని నూర్ బాషా దూదేకుల ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సిద్దయ్య తెలిపారు. స్థానిక ప్రతాప్ రెసిడెన్సీలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర నూర్ బాషా దూదేకుల ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అబుల్ కలాం ఆజాద్ జయంతి సంధర్భంగా నూర్ బాషా దూదేకుల కులస్థుల నుండి గ్రూప్ 1, గ్రూప్ 2 ఉద్యోగులకు, రిటైర్డ్ ఉద్యోగులను ఐక్య వేదిక పైకి చేర్చి సన్మానం నిర్వహిస్తున్నామని వివరించారు. స్థానిక గౌతమి ఇంజనీరింగ్ కళాశాలలో జరిగే ఈ కార్యక్రమానికి ఆదోని కి చెందిన ఐఆర్ఎస్ కె.సమీర్ రాజా, కర్నూలు ఆర్అండ్‌బి చీఫ్ ఇంజనీర్ కబీర్ బాషా, కర్నూలు కలెక్టర్ రంజిత్ బాష దాదాపు 100మంది వరకు సర్వీస్ అండ్ రిటైర్డ్ డీఎస్సీలు, నలుగురు జడ్జిలు, 5మంది హైకోర్టు లాయర్‌లు, 20మంది సీనియర్ డాక్టర్లు, ముగ్గురు డిఎఫ్ఓలు, రిటైర్డ్ సూపరిండెంట్ కమాండెంట్ రాజా కిశోర్ బాబు, చిత్తూరు డిప్యూటి సీఈఓ జుబెదా హాజరవుతారని, వారిని సన్మానిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో నూర్ బాషా దూదేకుల ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాజీ, ఉపాధ్యక్షులు మహబూబ్ బాషా, బ్రహ్మం, రాష్ట్ర కార్యదర్శులు కన్నయ్య, నాగూర్ వలి, గౌరవాధ్యక్షులు నాగూర్ తదితరులు పాల్గొన్నారు.

## గజ లక్ష్మి దేవి అలంకారంలో వాసవీ మాత

**దువ్వూరు, అక్టోబర్ 11, ప్రభాతవార్త:** దువ్వూరులోని శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో శుక్రవారం వాసవీ మాత గజ లక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చింది. ఈ సంధర్భంగా ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీ కన్యకా పరమేశ్వరి మాతకు వివిధ రకాల పూజలు, అభిషేకాల, అర్చనలు నిర్వహించారు. అలాగే శనివారం విజయదశమి సంధర్భంగా గ్రామోత్సవం నిర్వహించేందుకు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నారు. గ్రామోత్సవం సంధబ్బంగా వాసవీమాత ఊరేగింపు, సాంస్కృతిక కార్యక్రమాలు, నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## వాల్మీకులను నట్టేట ముంచితే సహించేదిలేదు

### వాల్మీకి మహాసేన నాయకుల హెచ్చరిక




పోస్టర్ విడుదల చేస్తున్న దృశ్యం

**మదనపల్లెక్రైం, అక్టోబర్ 11 ప్రభాతవార్త :** వాల్మీకులకు అనాధికాలంగనా అన్యాయం జరుగుతున్నా పాలకులు పట్టించుకోవడం లేదని, ఇలాగే కొనసాగితే రాష్ట్ర వ్యాప్తంగనా ఉన్న వాల్మీకి భోయలు రోడ్డుమీదకి వచ్చి ఉద్యమాలు చేస్తామని వాల్మీకి మహాసేన నాయకులు ముత్తరాశి హరిక్రిష్ణ అన్నారు. మదనపల్లె ప్రెస్‌క్లబ్‌లో విలేకర్ల శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఉన్న వాల్మీకులు కొన్నిచోట్ల ఎస్‌టిలుగా, కొన్నిచోట్ల బిసిలుగా గుర్తించబడుతూ ఉన్నారన్నారు. బిసిలుగా గుర్తింపబడుతున్న తాము రిజర్వేషన్ పలాలకు దూరంగా ఉండి ఉద్యోగాలు పొందలేకపోతున్నామన్నారు. ఈనెల 17న వాల్మీకి జయంతిని రాష్ట్ర వ్యాప్తంగా పండుగలా జరపాలన్న ప్రభుత్వ నిర్ణయం పట్ల తాము సంతోషంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి మహాసేన రాష్ట్ర నాయకుడు విజయకుమార్, జిల్లా నాయకుడు ముత్తరాశి రవి, నియోజకవర్గ నాయకులు శీన, చౌడేపల్లి నాయకులు మునుస్వామి, బంగారు శంకర్, బొగ్గిటి క్రిష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థికసంఘం గ్రాంట్లుతో పంచాయితీల్లో పనులు

**కురబలకోట, అక్టోబర్ 11 ప్రభాతవార్త :** 15వ ఆర్థికసంఘం, గ్రామ పంచాయితీ జనరల్ పండ్స్ నుంచి ప్రభుత్వం నిర్దేశించిన పనులనే చేపట్టాలని కురబలకోట ఈఓఆర్‌డి అబ్దుల్‌షుకూర్ తెలిపారు. మండలంలోని 11గ్రామ పంచాయితీలకు 15వ ఆర్థిక సంఘం నిధులు వచ్చాయని తెలిపారు. ఈ నిధులతో గ్రామాల్లో ఆర్‌ఓప్లాంట్స్, షాపింగ్‌రూములు, రచ్చబండలు, కమ్యూనిటి హాలు, దోభిఘాట్స్, సిసిరోడ్లు, ఆర్‌డబ్ల్యుఎస్‌కు సంబంధించి కొత్తబోర్లు, బస్టాండులో మరుగుదొడ్లు ఏర్పాటుకు వెచ్చించాలని ఆయన తెలిపారు.

## యువత క్రీడల్లో రాణించాలి : సురేంద్రయాదవ్

### క్రికెట్‌విజేత దిన్నెమీదపల్లె టీమ్



విజేతలకు ట్రోపిని అందజేస్తున్న దృశ్యం

**కురబలకోట, అక్టోబర్ 11 ప్రభాతవార్త :** యువత ఆటల పోటీల్లో రాణించాలని టిడిపి రాజంపేట పార్లమెంటరీ బిసిసెల్ అధ్యక్షులు సురేంద్రయాదవ్ అన్నారు. మండల కేంద్రమైన కురబలకోటలో వారంరోజులుగా జరుగుతున్న ప్రీమియర్‌లీగ్ క్రికెట్‌టోర్నీ విజేతగా దిన్నెమీదపల్లె టీమ్ నిలిచింది. కురబలకోట హైస్కూల్‌లో వారం రోజులుగా క్రికెట్ టోర్నీ నిర్వహించారు. ఈ టోర్నీలో దిన్నెమీదపల్లె విన్నర్‌గా, విరాట్ రన్నర్‌గా నిలిచాయి. విజేతకు ట్రోపిని టిడిపి రాజంపేట పార్లమెంటరీ బిసిసెల్ అధ్యక్షులు సురేంద్రయాదవ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్లు వినోద్, ముక్తార్, ఫయాజ్, సాయినాథలు తదితరులు పాల్గొన్నారు.

## క్షేమంగా గమ్యం చేరాలంటే హెల్మెట్ ధరించండి : సిఐ



అవగాహన కల్పిస్తున్న సిఐ చాంద్‌బాషా

**మదనపల్లెక్రైం, అక్టోబర్ 11 ప్రభాతవార్త :** క్షేమంగా గమ్యం చేరాలంటే బైకులు నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని వన్‌టౌన్ సిఐ చాంద్‌బాషా తెలిపారు. జిల్లా ఎస్‌పి విద్యాసాగర్‌నాయుడు అదేశాలతో శుక్రవారం సాయంత్రం మదనపల్లె బెంగుళూరు రోడ్డులో వాహనాల తనిఖీ నిర్వహించారు. హెల్మెట్ లేకుండా బైకులు నడుపుతున్న వారిని గుర్తించి, కౌన్సిలింగ్ ఇచ్చారు. ప్రాణం యొక్క విలువను వివరించారు. కుటుంబ సభ్యులు రక్త సంబంధీకులు, ఆత్మీయులను కోల్పోతే ఆ కుటుంబం ఎలాంటి కష్టాల్లో కూరుకుపోతారో తెలిపారు. ఒక్కసారి మానసిక ధైర్యాన్ని కోల్పోతే ఆ కుటుంబం బయటపడడం కష్టం అన్నారు. కుటుంబ సభ్యులను దృష్టిలో ఉంచుకొని వాహనాలు నడిపే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ దరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలనో ఎస్ఐ అన్సర్‌బాష, సిబ్బంది సయ్యద్‌బాషా, తేజ, సింహా, జమీర్, లత తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మహాలక్ష్మీ దేవి అలంకారంలో అమ్మవారు




**చెన్నూరు,అక్టోబర్ 11,ప్రభాతవవార్త :** మండలంలోని రామలింగ చౌడేశ్వర దేవి ఆలయంలో శుక్రవారం 9వ రోజు అమ్మవారు శ్రీ మహాలక్ష్మీ దేవి అలంకారంతో కొలువుదీరగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో అమ్మవవారు శ్రీ మహాలక్ష్మీ దేవి అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవి ఆలయంలో అమ్మవారికి ఉదయం గణపతి పూజ. అభిషేక పూజలు, కుంకుమార్చన నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో ఉట్టి కొట్టు పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో అనేక మంది తమ ప్రతిభను చూపించారు. రాత్రి అమ్మవారికి శ్రీ మహాలక్ష్మీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఇళ్ల దగ్గర నుంచి అమ్మవారి ప్రసాధాలను భాజా భజంత్రీల మద్య అమ్మవరిని చౌడేశ్వరి ఆలయం వరకు ఊరేగింపుగా వచ్చారు. అమ్మవారిని దర్శించుకునే భక్తులను ఆలయ కమిటీ నిర్వాహకులు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో ఉదయం అమ్మవవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. రాత్రి అమ్మవవారు శ్రీ గాయత్రీ దేవి అలంకారంతో భక్తులకు దర్శనం ఇచ్చారు. అమ్మవవారిని దర్శించుకున్న భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు తీర్థప్రసాదాలను అందజేశారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**పులివెందుల, అక్టోబరు 11, ప్రభాతవార్త :** మండలంలోని నల్లపురెడ్డిపల్లెలో శుక్రవారం టీడీపీ యువ నాయకుడు కడప యోగానందరెడ్డి, అనంతపురం కిమ్స్ సవేరా హాస్పిటల్ సంయుక్తంగా ఉచిత గుండెవైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని వేముల మండల ఇన్‌చార్జి మారెడ్డి జోగిరెడ్డి, పులివెందుల పట్టణ మాజీ అధ్యక్షుడు వెంకటరెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా సుమారు 200మంది రోగులు ఇక్కడికి వచ్చి పరీక్షలు చేయించుకున్నారు. అనారోగ్యంతో ఉన్న వారిని కిమ్స్ సవేరా హాస్పిటల్‌కు రెఫర్ చేశారు. ఈ సందర్బంగా మారెడ్డి జోగిరెడ్డి, వెంకటరామిరెడ్డిలు మాట్లాడుతూ కిమ్స్ సవేరా హాస్పిటల్ వారు ఇక్కడ వైద్య శిబిరం నిర్వహించడం సంతోషించదగ్గ విషయం అన్నారు.

## శ్రీ దుర్గా దేవీ అలంకారంలో అమ్మవారు



**లక్కిరెడ్డిపల్లె, అక్టోబర్ 11, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని విశ్వభారతి స్కూల్ సమీపంలో వెలసిన సర్వమంగళ దేవి సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా తొమ్మదవ రోజు శ్రీ రాజరాజేశ్వరి దేవిగా అమ్మవారిని ప్రత్యేకంగా ప్రధాన అర్చకులు శ్రీహరిస్వామి అలంకరించారు. ఈ సందర్భంగా కుంకుమార్చనలు, మంగళ హారతుల అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు చంద్రశేఖర్‌రెడ్డి, ఓబులేశ్వరమ్మ, ఆలయ ధర్మకర్తలు గొర్ల మోహన్‌రెడ్డి, భూదేవమ్మ, కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ బాలికా దినోత్సవం





**గాలివీడు, అక్టోబర్ 11(ప్రభాతవార్త):** మండలంలోని తూముకుంట గ్రామంలో అతెన సోలార్ వారి సహకారంతో ప్రేరణ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ బాలికా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రేరణ సంస్థ రీజనల్ కోఆర్డినేటర్ స్వర్ణలత మాట్లాడుతూ ప్రస్తుతం అభివృద్ధి చెందుతున్న కాలానికి అనుగుణంగా బాలికలు అన్ని రంగాల్లో రాణించడానికి అవసరమైన వ్యక్తిగత సంరక్షణ, ఆరోగ్య సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. చివరగా వివిధ అంశాల్లో ప్రతిభ కనమబరచిన బాలికలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ మమత, స్థానిక బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## ధనలక్ష్మి అలంకరణలో చౌడేశ్వరీ అమ్మవారు



**మదనపల్లె, అక్టోబర్ 11 ప్రభాతవార్త :** దసరా ఉత్సవాల్లో భాగంగా 9వ రోజు శుక్రవారం శ్రీ చౌడేశ్వరీ దేవి అమ్మవారు భక్తాదులకు ధనలక్ష్మి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అలయకమిటీ ఛైర్మెన్ పురాణం చంద్రశేఖర్ ఆధ్వర్యంలో చౌడేశ్వరీ ఆలయంలో అమ్మవారి దసరా ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. అనంతలక్ష్మీపతి, చెన్నూరు అంజనప్ప కుటుంబ సభ్యులు భక్తాదులకు తీర్థప్రసాదాలు దాతలుగా వ్యవహరించారు. శరనవరాత్రుల్లో భాగంగా చివరిరోజు చౌడేశ్వరీ అమ్మవారికి అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకొన్నారు. శనివారం దసరా పండగ సందర్భంగా అమ్మవారికి విశేష అలంకరణలు చేసి భక్తులకు దర్శనం కల్పించనున్నారు.

## శ్రీరాజరాజేశ్వరి అలంకరణలో కన్యకాపరమేశ్వరి



**మదనపల్లె, అక్టోబర్ 11 ప్రభాతవార్త :** దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 9వ రోజు శుక్రవారం శ్రీ రాజరాజేశ్వరి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆర్యవైశ్య ఆలయ కమిటీ అధ్యక్షులు ఓంప్రకాష్ ఆధ్వర్యంలో అమ్మవారికి వైభవంగా పూజలు జరిగాయి. ఉభయ దారులుగా రీటైల్ జనరల్ మర్చంట్స్ అసోసియేషన్స్ వారు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అలంకరణలో అమ్మవారు అత్యంత సుందరీకరణగా భక్తులకు దర్శనమిచ్చారు. శనివారం దసరా పండగ సందర్బంగా అమ్మవారిని విశేష అలంకరణ చేయనున్నారు. 9రోజులు పాటు అమ్మవారు వివిధ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.

## కేంద్ర మంత్రిని కలిసిన రాష్ట్ర తెలుగుయువత అధ్యక్షులు



కేంద్రమంత్రితో తెలుగుయువత అధ్యక్షులు

**మదనపల్లె, అక్టోబర్ 11 ప్రభాతవార్త :** కేంద్ర మంత్రి కింజారపు రామ్మోహన్‌నాయుడును రాష్ట్ర తెలుగుయువత అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం శ్రీకాకుళంలో ఆయనను కలిసి వివిధ అంశాలపై చర్చించారు. అదే విధంగా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, ప్రజాసమస్యలపై కేంద్ర మంత్రి దృష్టికి ఆయన తెచ్చారు. మదనపల్లె నియోజకవర్గంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించి కూడా కేంద్రమంత్రికి విన్నవించారు. ముఖ్యంగా రాష్ట్రాభివృద్ధి కోసం కేంద్రం నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## యువత క్రీడల్లో రాణించాలి : సర్పంచ్



క్రీడాసామాగ్రిని అందజేస్తున్న దృశ్యం

**మదనపల్లె, అక్టోబర్ 11 ప్రభాతవార్త :** యువత విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని కురవంక సర్పంచ్ చిప్పిలి చలపతి తెలిపారు. శుక్రవారం కురవంక పంచాయితీకి చెందిన యువతకు గ్రామ సచివాలయం వద్ద క్రికెట్ బ్యాట్లు, స్టెంపులు, బాల్స్‌లను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. క్రీడల్లో ఉన్నత స్థాయికి చేరితే ఉద్యోగాల్లో కూడా స్థిరపడవచ్చునన్నారు. స్పోర్ట్స్ కోటా కింద ఉద్యోగాలు లభించే అవకాశం ఉందన్నారు. అంతేకాకుండా క్రీడల వల్ల యువతకు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వం ఏర్పడుతుందన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు సోమశేఖర్, చిన్నరెడ్డప్ప, సిమెంటు రమణ తదితరులు పాల్గొన్నారు.

## 18నుంచి గ్రామాల్లో పల్లెపండగ : ఎండిఓ మస్తాన్‌వల్లి



**మదనపల్లె, అక్టోబర్ 11 ప్రభాతవార్త :** మదనపల్లె రూరల్ మండలంలోని గ్రామ పంచాయితీల్లో ఈనెల 18నుంచి 22వరకు పల్లెపండగ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ మస్తాన్‌వల్లి తెలిపారు. తొలుత సిటిఎం గ్రామ పంచాయితీల్లో కార్యక్రమం ప్రారంభం అవుతుందన్నారు. పల్లెపండగ కార్యక్రమంలో ఎన్ఆర్ఈజిఎస్ పథకం కింద గ్రామాల్లో సిమెంటు రోడ్లు, కాలువలు, కల్వర్టులు వివిధ రకాల పనుల ప్రారంభానికి భూమిపూజ చేయడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే షాజహాన్‌బాషా ఆధ్వర్యంలో పనులకు భూమిపూజ చేయడం జరుగుతుందన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు పల్లెపండగ కార్యక్రమానికి హాజరు కావాలని ఆయన కోరారు. జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా మంజూరు అయిన నిధులతో గ్రామాల్లో ప్రజా అవసరాల మేరకు పనులు చేపట్టేందుకు ఇప్పటికే గ్రామాల్లో గ్రామసభల ద్వారా గుర్తించడం జరిగిందన్నారు.

